FORMATIVE ASSESSMENT - I

CCE MODEL

సిలబస్

తెలుగు : 1. మాతృభావన, 2. అమరావతి,
3. జానపదుని జాబు (5 మార్కులు)
సంస్కృతసుధా : 1. लोकहितं मम करणीयम् (5 మార్కులు)

కాంపోజిట్ కోర్స్
తెలుగు, సంస్కృతసుధా
తరగతి - 10

సమయం : 45 నిమిషాలు | మార్కులు : 20

పుస్తక సమీక్ష	ప్రాజెక్టు పని	రాతపని	రాతపరీక్ష	మొత్తం
10	10	10	20	50

తెలుగు — 15 మా

I. క్రింది పద్యం ప్రతిపదార్థం రాయండి. — 4 మా

1. శివరాజంతట మేల్కుసుంగుఁ దెరలో - స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిఁ బోలు నా యవనకాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాజఁగఁ జూచి వల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవభూజంగమ పుణ్యదేవతలు; మాతా! తప్పు సైరింపుమీ !"

II. క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. — 3 × 2 = 6 మా

2. 'సోన్‌దేవుడు తప్పు చేసినా సరిదిద్దుకునే స్వభావం కలవాడు' అని నిరూపించండి.
3. దీపాలదిన్నె విశిష్టతను తెల్పండి.
4. జానపదుని జాబు పాఠ్యభాగ రచయిత ఎవరు ? ఆయన రాసిన ప్రసిద్ధ నాటకమేది ? సమాజంపై ఆ నాటక ప్రభావం ఎలాంటిది ?

క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానములు రాయండి. — 4 × ½ = 2 మా

5. పింగళి వెంకయ్యగారు గతంలో మిలిటరీ సర్వీసు చేసినందుకు, అప్పటి బ్రిటీష్ భారత ప్రభుత్వం బెజవాడ చిట్టినగర్‌లో ఇచ్చిన స్థలంలో పూరిగుడిసె వేసుకొని కాలాన్ని గడిపారు. వెంకయ్య మీద భక్తిశ్రద్ధలు గల పెద్దలు డాక్టరు కె.ఎల్. రావు, జి.యస్. రాజు వంటివారు జనవరి 15వ తేదీ 1963లో సన్మానం చేసి కొంత నిధిని అందించారు. ఆ తర్వాత ఆరు నెలలకే అంటే 1963 జులై 4న వెంకయ్య కీర్తిశేషులయ్యారు. తన మృతదేహం మీద జాతీయ పతాకాన్ని కప్పాల్సిందిగా వెంకయ్య కోరారు. శ్మశానం దగ్గర దాన్ని తీసి, రావిచెట్టుకు కట్టమన్నారు. ఆయన చివరి కోరిక నెరవేరింది.

ప్రశ్నలు :
అ) వెంకయ్యగారి చివరి కోరిక ఏమిటి ?
ఆ) అప్పటి బ్రిటీష్ భారత ప్రభుత్వం, వెంకయ్యగారికి ఎక్కడ స్థలం ఇచ్చింది ?
ఇ) వెంకయ్యగారికి 1963లో సన్మానం చేసిన పెద్దలు ఎవరు ?
ఈ) పై గద్యం చదివి ఒక ప్రశ్న తయారు చేయండి.

III. క్రింది వానికి సరైన జవాబును గుర్తించి బ్రాకెట్లో రాయండి. — 6 × ½ = 3 మా

6. వానాకాలంలో నల్లని మబ్బులమీద సౌదామినులు అందంగా ఉంటాయి. - గీత గీసిన పదం అర్థం ( )
అ) నీళ్ళు ఆ) మెరుపులు ఇ) ఉరుములు ఈ) పిడుగులు

7. ప్రహ్లాదుడు హరిభక్తుడు. హరి విల్లు అంటే ఇంద్రధనుస్సు. హనుమంతుడు హరీశుడు. 'హరి' అనే పదానికి నానార్థాలు గుర్తించండి. ( )
అ) విష్ణువు, అగ్ని, నీరు ఆ) కప్ప, శివుడు, వాయువు
ఇ) విష్ణువు, ఇంద్రుడు, కోతి ఈ) కుక్క, పిల్లి, కప్ప

SRPUBLICATIONS